


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



ఆదివారం 10 ఆగస్టు 2025 5 పేజీలు

## నాకు నువ్వు రక్షా.. నీకు నేను రక్షా.. మనమిద్దరం ఈ దేశానికి రక్షా

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రాఖి పండగ సందర్బంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖి వేడుకల్లో బిజెపి మహిళా నాయకురాళ్లు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా రాఖి కట్టి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రపంచంలో ఏ దేశంలో లేని విదంగా కేవలం మన భారత దేశంలో సోదరా భావానికి ప్రతీకగా దేశం అంతట రాఖి పండుగ జరుపుకోవడం మన సోదర భావానికి నిదర్శం అన్నారు. ఇది అనాది కాలంగా వస్తుందని భారతదేశానికి ఒక గొప్ప చరిత్ర సంస్కృతి, సాంప్రదాయలు కలిగి ఉందని భారతీయులంతా నా సోదరిమనులంటు పరాయి స్త్రీ ని కూడా అక్కగా, చెల్లిగా చూసే గొప్ప సంస్కృతి మన దేశంలోనే ఉందని అన్నారు. అలాంటి సంస్కృతిని, సోదరాభావన్నీ పెంపొందించే పండుగే రాఖి అని ఈ రాఖి అనేది అన్న –చెల్లికి, అక్క – తమ్మునికి రక్షాగా ఉంటు మనమంతా ఈ దేశానికి భరతమాతకు రక్షా ఉండాలని సూచించారు. చిన్నప్పటి నుండే పిల్లలో సోదరా భావన్నీ, దేశ భక్తిని నింపే ఇలాంటి సాంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను భావి తరాలకు తెలియజేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచరెడ్డి ప్రవళిక, మమతా, ఇందిరా, సుమిత్ర, హేమలత, వనిత, జ్యోతి, వరలక్ష్మి న్యాలం రాజు, నాగొల్ల లక్ష్మీనారా యణ, మాస్టర్ శంకర్, నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## జంజీరా పూర్ణిమ పద్మశాలీలకు ఆత్మీయ పండుగ

### -ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**సూర్య బాన్సువాడ**

బాన్సువాడలోని ప్రసిద్ధ మార్కండేయస్వామి దేవాలయం ఆవరణలో శనివారం జంజీరా పూర్ణిమ వేడుకలు ఆనందోత్సాహాలతో వెల్లివిరిశాయి. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు చిన్నా, పెద్దా, మహిళా, పురుష భక్తులు పెద్దఎత్తునహాజరై, భక్తిభావంతోపాల్గొన్నారు. ఉదయంస్వామివారికి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించగా, సాంప్రదాయ వేషధారణలో పద్మశాలీమహిళలు, పురుషులు మెరిసిపోయారు. అందరూ జంజీరాలు ధరించి, స్వామివారికి మంగళహారతులు సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరై, జంజీరా పూర్ణిమ అనేది పద్మశాలీ సమాజానికి ఆత్మీయమైన అద్భుతమైన పండుగ అని పేర్కొన్నారు. ఇది సమాజ ఐక్యత, ఆచారాలను ప్రతిబింబించే వేడుక అన్నారు. అనంతరం పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్‌లను సంఘం సభ్యులు ఘనంగాసత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తి సాన్నిధ్యంతో, సాంప్రదాయ కీర్తనల స్వరాలతో మార్మోగింది. పుష్పాలంకరణల మధ్య మార్కండేయ స్వామి దర్శనం కోసం భక్తులు క్యూలలో నిలబడి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, అచ్చుకట్ల జీవన్, బాలకృష్ణ తదితరులు పాల్గొని ఉత్సవాలను మరింత ఘనతపరిచారు.

## దొంగ సొత్తు కొనుగోలు చేసిన ఇద్దరు అరెస్ట్

### - బంగారం ఆభరణాలు స్వాధీనం

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జాతీయ రహదారులపై దోపిడీలు, గ్రామాల్లో ఇళ్ల దొంగతనాలకు పాల్పడిన పార్థి గ్యాంగ్ లో ప్రధాన నిందితుడు భాస్కర్ బాపూ రావు చవాన్ (A2)ను గాంధారి పోలీసులు 07.08.2025న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో, అతను దొంగ సొత్తును మహారాష్ట్రకు చెందిన బీరదర్ అబిషేక్, ఇర్ఫాన్ నూర్ ఖాన్‌లకు అమ్మినట్లు బయటపడింది. దొంగ సొత్తు అని తెలిసి కూడా కొనుగోలు చేసిన ఈ ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, మాట్లాడుతూ "దొంగ సొత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరాదు. ఎవరికైనా ఇలాంటి సొత్తు అందినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. ఈ కేసు ఛేదనలో భాగమైన సదాశివ నగర్ సిఐ బి. సంతోష్ కుమార్, సిసిఎస్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ బి. ఆంజనేయులు, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్, సిసిఎస్ సిబ్బంది, స్థానిక పోలీసులను ఈ కేసును ఛేదించినందుకు ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## పద్మశాలి కళ్యాణ మండపానికి సహకరిస్తా

### - కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు ఈరోజు శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ మందిరంలో రాఖీ పూర్ణిమ పండుగను జంజరాల పూర్ణిమ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాజరయ్యారు. అనంతరం కామారెడ్డి శాసనసభ్యులు కాటి పల్లి వెంకటరమణ రెడ్డిని పట్టణ పద్మశాలి సంఘం కుల బాంధవులు శాలువా మెమొంటోతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసనసభ్యులు కాటి పల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పట్టణ పద్మశాలి సంఘం పెద్దమనుషుల, విజ్ఞప్తి మేరకు పద్మశాలి కళ్యాణ మండప నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు. అదేవిధంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి కుల బాంధవులకు కామారెడ్డి నియోజవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాఖీ పండుగ ఔన్నత్యాన్ని అక్క అన్న చెల్లె తమ్ముడు అనుబంధాన్ని గుర్తుచేసే గొప్ప పండుగ రాఖీ పౌర్ణమని అన్నారు. ఈ సంస్కృతిని నేటి యువతీ యువకులు ఈ ఆచారాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి తుమ్మ రమేష్ కోశాధికారి రూమాండ్ల మహేందర్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య జిల్లా కోశాధికారి షబ్బని ధర్మపురి కౌన్సిలర్ అవధూత నరేందర్, క్యాతంసిద్ధిరాములు, గురుదాస్ గోవర్ధన్ ఉపాధ్యక్షులు సామల బాల నరసయ్య చౌకి హరిదాస్ సబ్బని శంకర్ పడిగే శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు కైరం కొండ రమేష్ చౌకి లక్ష్మీనారాయణ పద్మశాలి సంఘం నాయకులు వంగ ప్రసాద్ కుర్రి రవి యువజన సంఘం నాయకులు సురేష్, రాజు మహిళా సంఘం జిల్లా సంఘం నాయకులు పట్టణ పద్మశాలి సంఘం కుల బంధువులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## జుక్కల్ నియోజకవర్గ ఆడబిడ్డలతో కలిసి రాఖీ వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే

**సూర్య పిట్లం**

రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మండలానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు అంగన్వాడి టీచర్లు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు రాఖీలు కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాఖీలు కట్టిన అక్కా చెల్లెళ్లతో పాటు నియోజకవర్గ ఆడబిడ్డలందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా నేను కూడా మీ సోదరుడుగా,మీ అన్నగా,మీ తమ్ముడిగా మీ వెన్నంటి ఉండి..జుక్కల్ అభివృద్ధిలో మీ సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని అన్నారు. మా అక్కా చెల్లెల ఆశీర్వాదం నాపై ఎప్పటికీ ఉండాలని కోరుతూ మరోసారి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా రాఖీ పండగ వేడుకలు

**సూర్య మోర్తాడ్**

మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల యందు రాఖీ పండగ వేడుకలను లయన్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమారు 300 మంది విద్యార్థులకు రాఖీలను అందించి బిస్కెట్ ప్యాకెట్లను క్లబ్ తరఫున అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ మాట్లాడారు. రాఖీ అంటే "రక్షాబంధన్" రక్షణ కోసం కట్టే బంధమే "రక్షాబంధన్" అని అన్నారు. "రక్షాబంధన్ "అనేది అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల, అనుబంధానికి ప్రేమకు ప్రతీక అని తెలిపారు. సోదరీమణులు తమ అన్నలకు రాఖీ కట్టి తోబొట్టువులైన అన్న, తమ్ముడు




ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సంతోషంగా ఉండాలని కోరుకుంటారన్నారు. ఇక అన్నలు కూడా తన చెల్లెళ్లకు కానుకలు సమర్పించుకొని జీవితాంతం రక్షణగా నిలుస్తానని హామీ ఇస్తారన్నారు. ఈ విషయం నేరుగా చెల్లెళ్లకు, అక్కలకు తెలుపకపోయినా తన మనసులో మాత్రం మనస్ఫూర్తిగా కోరుకుంటాడు అని చెప్పారు. ఈ రాఖీ పండగ వేడుకలు అన్నయ్య, చెల్లెల్లా మధ్య విడదీయని బంధంగా చెప్పవచ్చన్నారు. సమాజంలో ఎంత ఎత్తుకు ఎదిగిన ఈ రాఖీ పండుగ రోజు కచ్చితంగా కలుసుకొని, వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, మనస్ఫూర్తిగా ఆనందం పొందే పండగనే ఈ రాఖీ పండగ అని స్పష్టం చేశారు. అందుకే ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచింది రాఖీ పండగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ మామిడాల మనోహార్, క్లబ్ ట్రెజరర్ నిమ్మ రాజన్న, క్లబ్ సభ్యులు ముసుకు రమేష్, కడపటి రాజేశ్వర్, పుప్పాల అశోక్, లు పాల్గొన్నారు.

## అమ్మ జ్ఞాపకార్థం" అమ్మ కానుక "

**సూర్య ఇందూర్**




నిజామాబాద్ నగరంలోని మూడో డివిజన్ కు చెందిన బిజెపి నాయకుడు చింత శ్రీనివాస్ రెడ్డి తన తల్లి కీర్తిశేషులు చింత నరసమ్మ జ్ఞాపకార్థం ఇకపై తమ డివిజన్లో పార్టీలకతీతంగా ఎవరి ఇంట్లోనైనా సరే ఆడపిల్ల జన్మనిస్తే కానుకగా వారి కుటుంబానికి 5,016 రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని ఆయన ప్రకటించారు. ఆడపిల్లలంటే చిన్నచూపులు చూడకుండా ఉండడం కోసమే తాను ఈ నిర్ణయం తీసు కున్నట్లు తన తల్లి జ్ఞాపకార్థం మాత్రమే తమ డివిజన్లో మాత్రమే ఈ ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఎవరి ఇంట్లోనైనా ఆడపిల్లలు జన్మనిస్తే తనను సంప్రదించాలని ఆయన కోరారు. ఇది ఇలా ఉండగా ఆయన నిర్ణయం పట్ల డివిజన్ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## హనుమాన్ ఆలయానికి మైకు సౌండ్ సిస్టం వితరణ

**సూర్య పిట్లం**



మండలంలోని గౌరారం గ్రామం ఆంజనేయస్వామి దేవాలయానికి రూ.7500 విలువ చేసే మైకు సౌండ్ సిస్టం దేశాయిపేట్ గ్రామానికి చెందిన బి ఎల్లయ్య ఉపాధ్యాయులు గౌరారం గ్రామ పెద్దలు హనుమంతరావు ఫటేల్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ గౌరారం గ్రామంలో తను ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తుంటానని స్కూల్ పక్కనే ఉన్న ఆలయంకు సౌండ్ సిస్టం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామస్తులు ఆలయంకు సౌండ్ సిస్టం అందజేసిన ఎల్లయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు హనుమంతరావు పటేల్, అంజయ్య, మైసయ్య, హనుమాన్లు, వీర గౌడ్, విట్టల్, లక్ష్మ గౌడ్, రాజు, సత్యం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామివారి గిరి ప్రధాక్షాణ కు ఏర్పాట్లు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం,జలాల్ పూర్ గ్రామం లో శ్రావణ మాస పౌర్ణమి ని పురస్కరించుకుని కొండల్లో స్వయం భువు గా వెలసిన శ్రీ రంగనాథ స్వామివారి కొండచుట్టూ కొండలను తొలచి మార్గం ఏర్పరిచారు.. తొలిసా రిగా పౌర్ణమి రోజున స్వామివారి గిరిప్రదక్షిణ కి ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు.. ఇట్టి కార్యక్రమం లో ఆలయ అర్చకులు యతీంద్ర రాజుల వేణు గోపాల్,వేద పురోహితులు కృష్ణ చైతన్య ఆచార్యులు ఆధ్వర్యంలో వైష్ణవ సంప్రదాయం ప్రకారం గా ముందుగా ధ్వజస్థంభం వద్ద విష్వక్సేన సహిత, త్రి కలశ స్థాపన,బలిహరణం నిర్వహించి భక్తులందరి తో మొదటిసారిగా కొండ చుట్టూ స్వామివారికి ప్రదక్షిణ చేశారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయ,గ్రామ కమిటీ సభ్యులు,గ్రామప్రజలు,భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఇంట్లో రక్షాబంధన్ వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరి ంచుకొని శనివారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసంలో రక్షాబం ధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ కు ఆయన సోదరీమణులు బాలలక్ష్మి,సుగుణ,ప్రమీల. విమల,శోభలు రాఖీ కట్టి సోదరుడిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ అన్నా చెల్లెల ఆప్యాయతకు ప్రతీక అయిన రక్షాబంధన్ సందర్భంగా తన సోదరీ సోదరీమణులు ప్రతి సంవత్సరం రాఖీలు కట్టడం ఆనవాయితీగా వస్తుందని, ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం రక్షాబంధన్ సందర్భంగా నిర్వహించే జంధ్యాల పౌర్ణమిని సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ మందిరంలో రాఖీలు కట్టుకొని యజ్ఞోపవీత నిర్వహించారు. అనంతరం పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పద్మశాలి సంఘ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కుర్రి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీరామ్ రాజు, క్యాషియర్ జోర్రిగల జీవన్, సెక్రెటరీ గూడూరు శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ కుర్రి నవీన్ కుమార్,గౌరవ అధ్యక్షుడు కుర్రి రాజయ్య, తాటిపాముల లింబాద్రి, మండల అధ్యక్షుడు జోర్రిగల లక్ష్మయ్య, గూడూరు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేట లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలో రక్షా బంధన్ వేడు కలు శనివారం ఘనంగా జరుపు కున్నారు. అక్కాచెల్లెళ్లు తమ సోద రులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చి న మహిళలతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఈ మేర కు రాఖీ కట్టిన సోదరీ మణు లకు సోదరులు కానుకలు అందించారు. స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డికి చెల్లెలు నవనీత రాఖి కట్టి పండుగ శుభాకాంక్షలు తెలి పారు.. పండు గను పురస్కరించుకుని ఆడపడుచుల రాకలతో ప్రతీ ఇళ్లు బంధుమిత్రులతో కళకళాడాయి. పండుగను పురస్కరించుకుని స్వీట్లు, రాకీ దుకాణాలకు ప్రజలం తా తరలివచ్చి తమకు కావాల్సిన స్వీట్లు, రాఖీలు కొనుగోలు చేశారు

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**సూర్య వేల్పూర్**

ఈ ఏడాది జూన్ 5 వ తేదీ వరకు పట్టా పాస్ బుక్ వచ్చిన వారికి ఇప్పటివరకు రైతు బీమా చేసుకొని రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ స్నేహ తెలిపారు. దరఖాస్తు ఫారం, నామిని ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, జతపరిచి వ్యవసాయకార్యాలయంలో అందజేయాలని తెలిపారు .ఆగస్టు 16వ తేదీ 1966 నుండి ఆగస్టు 14 2007 మధ్యలో పుట్టిన రైతులకు మాత్రమే భీమాకు అర్హులు అని ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు వయసున్న రైతులు మాత్రమే భీమా చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకుని వారు వెను వెంటనే చేసుకోవాలని దరఖాస్తుకు చివరి తేదీ ఈనెల 13ఆగస్టు 2025 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో ఈరోజు యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాల్కొండ మండల యూత్ అధ్యక్షుడు తౌటు అరవింద్ యూత్ కాంగ్రేస్ జెండా ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, మైనార్టీ మండల ప్రెసిడెంట్ జావిద్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు తేజ సన్నీ యాదవ్ నాయకులు యూనిస్, కుమ్మరి గంగాధర్, కుంట సంతోష్ గౌడ్, నవీన్ కుందారం శీను, పద్మా రావు, మేక నగేష్, డి సాయన్న ,విద్యాసాగర్, గడ్డం రవి, డిష్ వెంకటేష్, దయాకర్, పురుషోత్తం, హారి కృష్ణ,గోపు ఉషన్న, మజార్, గడ్డం రాము, తౌటు సన్నీ,పురుషోత్తం, పాల్గొన్నారు.

## తమ్ముడిని కిడ్నాప్

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని ముదక్ పల్లి తండాకు చెందిన ఓ మహిళా తన తమ్ముడిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లిందని అదే తండాకు చెందిన మరో మహిళా ఫిర్యాదు చేసారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నట్టు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. సదరు యువకుడు గురువారం నిజామాబాద్ వెళ్తున్నానని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, కిడ్నాప్ కు గురై ఉంటాడని భాధిత కుటుంబీకులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### - పండగ రోజే విషాదం

**సూర్య- నవీపేట్**



సోదరి సోదరుల మధ్య ప్రేమానురాగాలకు సూచకంగా రక్షబంధన్ పండుగను జరుపుకుంటారు. అలాంటి పండగ రోజు అక్క చేత రాఖీ కట్టించుకున్న తమ్ముడు తిరుగు ప్రయాణంలో తిరిగిరాని లోకానికి చేరుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే. బాసర గ్రామానికి చెందిన సాయిబాబా (19) రాఖీ పండుగను సందర్భంగా శనివారం ఉదయం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న సోదరి చేత రాఖీ కట్టించుకోవడానికి స్నేహితుడు అరవింద్ తో కలిసి స్కూటీపై వెళ్లాడు. సోదరి చేత రాఖీ కట్టించుకుని ఆనందంగా తిరుగు ప్రయాణం అయ్యాడు. ఈ క్రమంలో స్కూటీని అతివేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న లారీ కంటైనర్ ను బలంగా ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే సంఘటన స్థలంలో మృతి చెందాడు. స్నేహితుడు అరవింద్ స్వల్ప గాయాలతో బయటపడడంతో చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో జిల్లా కేంద్రానికి తరలించారు. మృతుడి మేనమామ బలగం రాజు ఫిర్యాదు మేరక ఎస్సై వినయ్ కుమార్ పంచనామ నిర్వహించి, కేసు నమోదు చేసి మృతదేహాన్ని జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంతో పాటు నాగంపేట్ గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివాసీ నాయకు పోడు సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సంఘ పెద్దలు 'ఆదివాసీ నాయకపోడ్ సంఘ భవనం'లో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి, ఆదివాసీ హక్కుల పోరా ట యోధుడు నాకపోడ్ మద్ది రాంచందర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ బస్సులు ఫుల్.......

**సూర్య కామారెడ్డి**

రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నుండి బస్సులు పూర్తిగా రద్ధి తో పూర్తిగా కిటకిటలాడు తున్నాయి. శుక్రవారం తో పాటు శనివారం రోజు ఆర్టీసీ బస్టాండ్ పూర్తి స్థాయిలో నిండి పోయిన మహిళలతో నిండిపోయింది కాలు పెట్టి కాలు తీస్తామన్నంత రద్దీ తో ఆర్టీసీ బస్టాండ్ కిటకిటలాడింది దీంతో అటు పోలీసులు బస్టాండ్ సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చెట్లు చేసుకోకుండా పోలీసులతో పహారా తిరిగి వారి వారి గమ్యస్థానాలకు వెళ్లే విధంగా మహిళలను జాగ్రత్తగా తీసుకుంటూ వారి వారి గమ స్థానాలకు పంపడానికి బస్సులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు ఆర్టిసి డిఎం




కరుణశ్రీ తెలిపారు. ఒకపక్క మహాలక్ష్మి పథకం ఉండడంతో ఈసారి భారీ సంఖ్యలో మహిళలు తమ గృహాల నుండి బయటకు వచ్చి రాఖీలు కట్టేందుకు సోదరులకు రాఖీలు కట్టెందుకు వచ్చిన మహిళలు తిరిగి తమ తమ గుమ్మ స్థానాలకు వెళ్తున్నారు దీంతో వేల సంఖ్యలో మహిళలు కామారెడ్డి హైదరాబాద్ నిజామాబాద్ కరీంనగర్ ఎల్లారెడ్డి బాన్సువాడ తదితర ప్రాంతాలకు భారీ సంఖ్యలో మహిళలు బస్సులలో ప్రయాణం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకాన్ని పూర్తిస్థాయిలో మహిళలు ఉపయోగిం చుకుంటున్నట్లు ఈరోజు రుజువైంది కుటుంబళ కుటుంబాలు బస్సుల్లో ప్రయాణం చేస్తూ తమ బంధువుల ఇంటికి వెళ్తూ పండగలకు కానీయండి ఇతర కార్యక్రమాన్ని బస్సులను పూర్తిస్థాయిలో వినియోగించుకుం టున్నట్లు ఆర్టిసి అధికారులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా పిల్లాపాపలతో వెళ్లే వారికి చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చింది.

## రోటరీ ఆధ్వర్యంలో బాలసదన్ లో రక్షాబంధన్ కార్యక్రమం...

### - సామాజిక సేవకు ముందుకు రావాలి..

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున బాలసదన్ లో రక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్ర




మానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ ఎం.స్వరూపా రాణి,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి వారు మాట్లాడుతూ రక్షాబంధన్ కార్యక్రమం ఒకరికి ఒకరు రక్ష గా ఉండాలని అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తోటి వారి పట్ల మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని అన్నారు. సిడీపీఓ ఎం స్వరూపారాణి మాట్లాడుతూ బాల సదన్ లో రోటరీ క్లబ్ వారు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించినం దుకు సంతోషంగా ఉందని,రక్షాబంధన్ కార్యక్రమం మన దేశంలో ఆడప డుచుల పండగగా రక్షాబంధన్ ను పిలుచుకుంటారని తెలియజే శారు. ఈ సందర్భంగా చిన్నారులకు పరీక్ష అట్టలను, కంపాక్స్ బాక్స్ మరియు పరీక్ష కిట్టు ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు శంకర్,ట్రెజరర్ రమణ కుమార్ రోటరీ మెంబర్స్ బాలరాజు, ధనుంజయ్, నాగభూషణం,దత్తాద్రి రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, బాలసదన్ సూపరిండెంట్ సంగమేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం

**సూర్య బాన్సువాడ రూరల్**

ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని బాన్సువాడ మండలం లోని హన్మాజిపేట్ గ్రామం లో ఘనంగా నిర్వహించా రు. కామారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యద ర్శి కొంకి గణేష్ ఆధ్వర్యంలో కొమరం



భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గిరిజన హక్కు ల కోసం పోరాడిన కొమరం భీంస్ఫూర్తిని గుర్తుచేసుకొని ఆయన అడుగు జాడల్లో నడువాలని ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ భూమి, నీరు మరియు అటవీ సంరక్షణ కోసం జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో పోరాటం సాగించిన అమరవీరుడు కొమరం భీమ్ అని, ఆయన త్యాగం,ధైర్యసాహసాలు స్ఫూర్తిదాయకమన్నారు ఆయన ఆశయాలు సాధిం చే దిశగా మనం ముందుకు సాగాలని,కుల అభివృద్ధికీ నిరంతరం కృషి చేస్తున్న కుల పెద్దలందరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పెంకటి గణేష్ , పోచయ్య,లింగం,రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పండుగ సంబరాలు

**సూర్య వేల్పూర్**

మండలంలోని అన్ని గ్రామాలలో రాఖీ పండుగ సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోదర సోదరీమణుల ఐక్యతను చాటుకు నేందుకు రాఖీ పండుగ అనేది ఒక రక్షగా ఉంటుందని తెలుపుతూ అక్క చెల్లెలు అన్నతమ్ములకు రాఖీలను కట్టి తమ ప్రేమను చాటుకున్నారు. గ్రామాల్లోని రాఖీ పండుగ సందర్భంగా ఆడపడుచులతో గ్రామాలు కళకళలాడుతూ కనిపించాయి.

## పోచారంకురాఖీ కట్టినసోదరి

**సూర్య బాన్సువాడ రూరల్**



రాష్ట్ర వ్యవసాయసలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఆమె సోదరి దొడ్ల సత్యవతి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. రాఖీ పౌర్ణమి పండ గపర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం బాన్సువాడ పట్టణంలోని పోచారం స్వగృహం లోఆయనసోదరి దొడ్లసత్యవతి రాఖీకట్టి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిమాట్లాడు తూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, అక్కాత మ్ముళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండుగఅన్నారు. రక్షా బంధం వేడుకలు తెలంగాణప్రాంతంలో ఘనంగా జరుపుకుంటారన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయనరాఖీ పౌర్ణమిశు భాకాం క్షలు తెలిపారు.

## రాజంపేట మండలంలో ఘనంగా రాఖీ వేడుకలు

### - సోదరభావానికి ప్రతీక - అన్నాచెల్లెళ్ల ఆత్మీయ వేడుక

### - రక్తసంబంధానికి ప్రతిరూపం - సోదరీమణులకు 'రక్షాబంధన్'

**సూర్య రాజంపేట**



తరాలు మారినా తరగని వన్నెతో తారతమ్యం లేకుండా జరుపుకునే పండుగ.. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయ వేడుక. రక్తసం బంధానికి ప్రతి రూపం. తోబుట్టు వుల తియ్యటి జ్ఞాపకం రక్షాబం ధన్. దీనినే రాఖీ పౌర్ణమిగా పిలుస్తారు. ఆప్యాయతలకు సాక్షిభూతమై అవనిపై అజేయంగా వర్ధిల్లుతున్న సంబురం. కొన్ని ప్రాంతాల్లో జంధ్యాల పౌర్ణమిగా పిలిచే ఈ పండుగ శ్రావణ పౌర్ణమి రోజున జరుపు కుంటారు. అయితే ఈ ఏడాది ఈ పండుగను ఆగస్టు 9న శనివారం జరుపుకున్నారు. విశ్వజనీన స్ఫూర్తి.రాఖీబంధం కేవలం సోదర, సోదరీమణుల మధ్యే కాకుండా మానవీయతతో కూడిన కరుణాంతరంగ వేడుకగా జరుపుకోవాలి. ఇదే విషయాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్



పిలుపునిచ్చారు. మన దేశం లోని హిందు వులు, ముస్లింల మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందిం చుకోవడా నికి రక్షాబంధన్ ఉత్సవాన్ని వేడుకగా చేసుకోవడంతో ఇది అంతర్జాతీయం గా గుర్తింపులోకి వచ్చింది.

## మత సామరస్యానికి ప్రతీకగా రక్షా బంధన్

### - గౌస్ పాషాకు మహిళల రాఖీలు

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ పట్టణంలోని టీచర్స్ కాలనీలో రాఖీపండుగ ఆహ్లాదకరంగా, సోదరభావంతో సాగింది. మతం, వర్గం తేడా లేకుండా అందరూ ఒకే వేదికపై కలసి పండుగ జరుపు కోవడం స్థానికుల ప్రశంసలు అందుకుం ది. పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గౌస్ పాషా నివాసంలో ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి పలువురు కాలనీ మహిళలు ఆయనకురాఖీలు కట్టి,శుభాకాంక్షలు తెలిపారు. గౌస్ పాషా స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకు న్నారు . పెద్దల ఆశీర్వాదం అందు కున్నారు. మతం, వర్గంతేడాలేకుండా అందరం ఒకే కుటుంబంలా కలిసి మెలిసి ఉండాలి. పండుగలు ప్రేమ, ఐక్యతకు వేదిక కావాలనీ ఈ సందర్భ ంగా గౌస్ పేర్కొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి రాఖీ.. అన్నాచెల్లెలు బంధం ప్రతీక

**సూర్య నసురుల్లాబాద్.**

బాన్సువాడ నియోజకవర్గం దుర్కి గ్రామానికి చెందిన చెందిన ఒక యువకుడు వినూత్నంగా అన్నాచెల్లె లు బంధాన్ని గుర్తుచేశారు. రాఖీ పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన తెలంగాణ స్టూడెంట్ పరిషత్ అధ్యక్షులు శ్రీకాంత్ కుటు ంబ సభ్యులతో కలిసి స్థానికంగా



ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి స్వయంగా రాఖీ కట్టారు. అంబే ద్కర్ సమాజానికి సమానత్వం,సోదరభావం, హక్కుల కోసం పోరాడిన మహనీయుడని, ఆయననుఅన్నగా భావించి కుమారుడు సాయి తేజ్, కు మార్తె వర్షిని తో కలిసి రాఖీ కట్టడం తనకు గర్వకారణమని తెలిపారు. ఈ సంఘటన స్థానిక ప్రజల్లో ఆసక్తి రేపగా, పలువురు యువకుడి ఆలోచనను అభినందించారు. అన్నాచెల్లెలు బంధం రక్తసంబంధాలకే పరిమితంకా కుండా, స్ఫూర్తిదాతలతోనూఏర్పడవచ్చునిఈ చర్య ద్వారా సందేశం అందిం చారు.

## దేవునిపల్లిలో ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

**సూర్య కామారెడ్డి**

దేవునిపల్లి ఆర్యవై శ్య సంఘ వాసవి ఉద్యానవనంలో భవన నిర్మాణం కొరకు శంకు స్థాపన చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో దేవునిపల్లి వైశ్య సంఘం అధ్యక్షులు చింత గారి బాలయ్య, ప్రధాన కార్యదర్శి నంగునూరు కిరణ్ కుమార్ కొండూరి సాయినాథ్ కోశాధికారి పసుపునూరి నాగరాజు, పార్శి సంతోష్, గోలి సుధాకర్ ,తృప్తి సంగమేశ్వర్ ,కొమ్మ సంతోష్ మరియు తృప్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందిని నంగునూరు కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేవుని పల్లిలో ఇప్పటివరకు ఆర్యవైశ్య సంఘం భవ నం లేదు గనుక ఇక్కడ ఆర్యవైశ్యులు ఎక్కువగా నివసిస్తున్న సందర్భంలో వైసవి వాసవిఉద్యాన వనంలో ఆర్యవైశ్య సంఘం ఏర్పాటుకు శనివారం రోజున భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్ర మానికి ప్రముఖ వైశ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కా-తమ్ముడు అనుబంధానికి ప్రతీక - రాఖీ పౌర్ణమి

### - పోచారం భాస్కర్ రెడ్డి

**సూర్య బాన్సువాడ**

హైదరాబాద్‌లోని తన నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలను మాజీ డీసీసీబీ చైర్మన్, బాన్సువాడ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి శని వారం ఘనంగా జరుపుకున్నా రు. ఈ సందర్భంగా ఆయన అక్క శ్రీమతి పోచారం అరుణ తమ్ముడ చేతికి రాఖీకట్టి, ఆయురా రోగ్యా లు, విజయాలు కలగాలని




ఆశీర్వదించారు. రాఖీ కట్టిన తర్వాత అక్కా-తమ్ముడు మధుర క్షణాలను పంచుకున్నారు. అన్నా-చెల్లెలు, అక్కా-తమ్ముడు అను బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ సోదర సోదరీ మణుల బంధాన్ని మరింత బలపరు స్తుందని భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా "ప్రతి సోదరి సంతోష ంగా,సురక్షితంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటు న్నాను. రాఖీ పౌర్ణమి అందరికీ సౌభాగ్యం, సంతోషం కలిగించాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సోదరీమణులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సంతోషిమాత జన్మదిన వేడుకలు

**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో శనివారం సంతోషిమాత జయంతి వేడుకలను శని వారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా తెల్లవారి జాము నుంచి



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకం చేసి, నామ కరణ డోలహరణ చేసి, పల్లకి సేవ నిర్వహించారు. ఈ సంద ర్భంగా అన్నదానం, రాఖీ పౌర్ణ మహోత్సవం ఆలయంలో జరిగింది. ఈ కార్య క్రమంలో కోటి దత్తాత్రి, కోటి సంతోష్, శంకర్ గురుస్వామి, మల్లి కార్జున్ గురుస్వామి, రాజు గురు స్వామి, అశోక్ రావు సంతోషి మాత భక్తులు పాల్గొన్నారు.

# అక్కాచెల్లెళ్ల ఆశీర్వాదం నాపై ఎప్పటికీ ఉండాలి

## - అన్నగా మీకు నేనున్నా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

**సూర్య నిజాంసాగర్**

నియోజకవర్గంలోని అక్కాచెల్లెళ్ల ఆశీర్వాదం నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని నేను మీకు పెద్దన్నగా అండగా ఉంటానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి సందర్భంగా పిట్లం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు ఆయనకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ..మండలానికి చెందిన మహిళా సంఘాల సభ్యు లు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కు



రాఖీలు కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాఖీలు కట్టిన అక్కా చెల్లెళ్లతో పాటు నియోజకవర్గ ఆడబిడ్డలందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు..తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరు లను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తు న్నారని తెలిపారు. నేను కూడా మీ సోదరుడు గా,మీ అన్నగా,మీ తమ్ముడిగా మీ వెన్నంటే ఉంటూ జుక్కల్ అభివృద్ధిలో మీ సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని అన్నారు.మా అక్కా చెల్లెల ఆశీర్వాదం నాపై ఎప్పటికీ ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆయనతో పాటు సీనియర్ నాయకులు ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, అడ్వకేట్ రామ్ రెడ్డి, జుక్కల్ నియోజ కవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ ఇమ్రోజ్, లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మదనన్న రాఖీ కానుకతో 150 చీరల పంపిణీ

**సబ్దల్పూర్ గ్రామంలో యువ నాయకుడు జిలకర సత్యనారాయణ సేవా కార్యక్రమం కుముఖ్య అతిధులుగా మాజీ మున్సిపల్ చైర్మన్.సత్యం మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబ**

**సూర్యఎల్లారెడ్డి,**




రాఖి పౌర్ణమి సందర్భంగా సబ్దల్పూర్ గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ స్థానిక యువ నాయకుడు జిలకర సత్యనారాయణ"మదనన్న రాఖీ కానుక పేరుతో 150 చీరలను గ్రామంలోని అక్కచెల్లెమ్మలకు అందజేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ జెడ్పిటిసి సామెల్ హాజర్తె, వీరి చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ లు మాట్లాడుతూ "జిలకర సత్యనారాయణ గతంలోనూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల మనసులు గెలుచుకున్నారు. మదనన్న స్ఫూర్తితో గ్రామ ప్రజల పట్ల ఇలాగే సేవా కార్యక్రమాలు కొనసాగించాలని వారు కోరారు:ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సామెల్, గ్రామ మాజీ సర్పంచ్ నాయికోటి లక్ష్మి, రవీందర్, గ్రామ పెద్దలు నారాయణ, అంజయ్య, బయ్యను ఇసాక్, చింతల బాలయ్య, జక్కుల పర్వయ, బత్తుల దుర్గయ్య, యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య పిట్లం**



మండల కేంద్రంలోని మార్కెట్ యారు ్డలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతా రావు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నాయ కులు మండల పరిధిలోని గ్రామా లలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగి ంది. నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన నీటి సౌకర్యం,రోడ్లు, పాఠ శాల భవనం, కాంపౌండ్ వాల్, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాల పరిష్కా రం దిశగా ఎమ్మెల్యే కృషి చేశారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యల పరిష్కారమే నా లక్ష్యం ఎమ్మెల్యే

**- జుక్కల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా**

**సూర్య నిజాంసాగర్**




జుక్కల్ నియోజకవర్గం లోని గ్రా మాల్లో సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శని వారం పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మండలాల పరిధిలోని గ్రామాలలో నెలకొన్న సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం గ్రామాలలో నీటి సౌకర్యం,రోడ్లు, పాఠశాల భవనం,కాంపౌండ్ వాల్,డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాల వంటి కొన్ని సమస్యలు ఉన్నా య ని నాయకులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. జుక్క ల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చేసే వరకు అహర్నిశలు కష్టపడి పని చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామా ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి. పద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. పంథాల ఆధ్వర్యం లో హనుమాన్ గుడికి భారీ ర్యాలీ గా తరలి వెళ్లిన సభ్యులు సంఘం లో ఒకరికి ఒకరు రాఖీ కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్ర మం లో పద్మశాలి బాల్కొండ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు నర్సయ, జిల్లా కార్యదర్శి దయానంద్,సంఘ అధ్యక్షులు చిల్క గోపాల్, దుంపేటి లక్ష్మీ రాజ్యం,చిల్క సుదర్శన్, సెక్రటరీ దినేష్, జీవన్ ,నరేందర్, రమణ,నర్సింగ్ దాస్, కమలాకర్, వెంకట రమణ, గంగాధర్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా శనివారం రోజు ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గద్దె వద్ద పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. కార్యక్ర మంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనుష్ యాదవ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చందా రవి, కిసాన్ ఖేత్ అధ్యక్షుడు బద్దం సాగర్ రెడ్డి, కొమ్ముల శ్రీనివాస్, ఏట్టెం మహేష్, అబ్రార్, కె.ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, మల్లారెడ్డి, గంగారాం పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలకు

**- హాజరైన అర్ డి ఓ పార్థసింహారెడ్డి**



**సూర్య ఎల్లారెడ్డి.**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎల్లారెడ్డి ఆర్ డి ఓ పార్థసింహారెడ్డి విద్యార్థినిల తో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పాఠ శాల సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థినిలు, ఉపాధ్యాయి నిలు, ఆర్డీఓ పార్థ సింహారెడ్డి కి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినిలతో కలసి సహ పంక్తి భోజనం చేసినారు అనంతరం రోజు విద్యార్థినిలకు అందుతున్న మెనూ ను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థినిల జాగ్రత్తల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండి నాణ్యమైన భోజన ంతో పాటు విద్యా అందించాలని పాఠశాల ప్రత్యేక అధికారి వీణ కు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు ,అంజన, శ్రీదేవి లతో పాటు, కస్తూర్బా పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## షార్ట్ సర్క్యూట్ తో షాప్ దగ్ధం..రూ.10 లక్షల ఆస్తి నష్టం

**సూర్య మాక్లూర్**

మండలంలోని ముల్లంగి(బి) గ్రామానికి చెందిన ప్రశాంతి సారీ సెంటర్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది.శనివారం ఉదయం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ అవ్వగా స్థానికులు గమనించి షాప్ యజమానికి సమాచారం అందించగా,ఫైర్ ఇంజిన్ వచ్చి మంటలను ఆర్పేసింది.రాఖీ పండగ సంద ర్భంగా అప్పు చేసి తెచ్చిన బట్టలు బూడిద అయ్యాయని యజమాని వాపో యారు.సుమారు 10 లక్షల రూపాయలు విలువ ఆస్తి నష్టం జరిగింద న్నారు.ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

## అక్కా-తమ్ముడు అనుబంధానికి ప్రతీక - రాఖీ పౌర్ణమి

**- పోచారం భాస్కర్ రెడ్డి**

**సూర్య బాన్సువాడ**

హైదరాబాద్‌లోని తన నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలను మాజీ డీసీసీబీ చైర్మన్, బాన్సువాడ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి శని వారం ఘనంగా జరుపుకున్నా రు.ఈ సందర్భంగా ఆయన అక్క శ్రీమతి పోచారం అరుణ తమ్ముడి చేతికి రాఖీకట్టి, ఆయురా రోగ్యా లు, విజయాలు కలగాలని ఆశీర్వదించారు.రాఖీ కట్టిన తర్వాత అక్కా-తమ్ముడు మధుర క్షణాలను పంచుకున్నారు. అన్నా-చెల్లెలు, అక్కా-తమ్ముడు అను బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ సోదర సోదరీ మణుల బంధాన్ని మరింత బలపరు స్తుందని భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా "ప్రతి సోదరి సంతోష ంగా,సురక్షితంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటు న్నాను. రాఖీ పౌర్ణమి అందరికీ సౌభాగ్యం, సంతోషం కలిగించాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సోదరీమణులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా రాఖీ పండుగ సంబరాలు

**సూర్య వేల్పూర్**

మండలంలోని అన్ని గ్రామాలలో రాఖీ పండుగ సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోదర సోదరీమణుల ఐక్యతను చాటుకు నేందుకు రాఖీ పండుగ అనేది ఒక రక్షగా ఉంటుందని తెలుపుతూ అక్క చెల్లెలు అన్నతమ్ములకు రాఖీలను కట్టి తమ ప్రేమను చాటుకున్నారు.

# విద్వేషం అవినీతి,అన్యాయాలపై పోరాడుదాం

- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ -ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హందాన్, నూడ చైర్మన్ కేశ వేణు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్ హాజరయ్యారు. యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం విపుల్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గారి ఆధ్వర్యంలో 1966లో స్థాపించబడిందని అప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో మరియు జాతీయ రాజకీయాల్లో యూత్ కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించిందని దాని తర్వాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ మరింత బలంగా మారి యువతకు రాజకీయ వేదికగా మారిందని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్ అతిపెద్ద ప్రజాస్వామ్య యువజన సంఘం అని ,యూత్ కాంగ్రెస్ అనేకమంది సమర్థవంతమైన క్రమశిక్షణ కలిగిన జాతీయ మరియు రాష్ట్ర నాయకులను తయారుచేసిందని, యూత్ కాంగ్రెస్ తయారుచేసిన నాయకులు భారతదేశం అభివృద్ధికి బాటలు వేశారని యూత్ కాంగ్రెస్ అంటే క్రమశిక్షణకు పోరాటానికి త్యాగానికి మారుపేరని ఆయన అన్నారు.గత 65 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు యూత్ కాంగ్రెస్ అనేక సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా యువతకు మరియు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పని చేసిందని , కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పుడు అధికార పక్షంపై ఎన్నో పోరాటాలు చేసి యువతకు మరియు నిరుద్యోగులకు న్యాయం చేకూరేలా అనేక ఉద్యమాలు చేపట్టిందని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా 2014 నుండి మోదీ ప్రభుత్వంలో భారతదేశం చాలా సమస్యలు ఎదుర్కొంటుందని వాటన్నింటిని యూత్ కాంగ్రెస్ రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో ముందుండి దేశ ప్రయోజనాల అనునిత్యం పోరాటం చేస్తూనే ఉంటుందని , మత తత్వ విద్వేష బీజేపీని కేంద్రంలో గద్దె దించి రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడమే యూత్ కాంగ్రెస్ యొక్క లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ లో పనిచేయడానికి యువ గొంతులు మాతో కలిసి రావాలని, అన్యాయం, అవినీతి మరియు విద్వేషానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడాలని, మనమందరం కలిసి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెరుగైన భారతదేశం కోసం పోరాటం చేద్దామని ,ప్రతి ఒక్కరికీ ఒక ప్రకాశవంతమైన భవిష్యత్తును అందిద్దామని ఆయన యువతను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి గోపి, జెండా బాలాజీ ఆలయ చైర్మన్ లవంగం ప్రమోద్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షు లు అనుపాల్ కిరణ్ , ఎండి అద్నాన్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆదిత్య పాటిల్, నరేందర్ గౌడ్, ఇర్ఫాన్, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు మోయిన్, కల్పోలు వంశీ , దినేష్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రాల విడుదల

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ వ్యాయమశాల ఇస్కాన్ సత్సంగ భవనంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కరపత్రాలు, వాల్ పోస్టర్లు,శనివారం విడుదల చేశారు. ఈసందర్భంగా కామారెడ్డి జిల్లా ఇస్కాన్ ప్రతినిధి వెంకట దాసు ప్రభుజీ, గురువినయకుమార్,మల్లికార్జున్ గురుస్వామిలు మాట్లాడు తూ ఆగస్టు 10 నుంచి 17 వరకు కామారెడ్డి ఇస్కాన్ సత్సంగంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రధానంగా ఆగస్టు 15న ఉదయం 11:30 గంటలకు ఉచిత శ్రీకృష్ణ హెూమం, ఆగస్టు 16న రాత్రి అర్ధరాత్రివరకు శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు,ఆగస్టు17ననందోత్సవం, శ్రీల ప్రభుపాద వ్యాస పూజ నిర్వహించ నున్నట్లు వివరించారు. పుణ్య కార్యక్రమాలకు బాన్సువాడ, జుక్కల్, కామారెడ్డి పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి స్ఫూర్తిని పొందాలని వారు కోరారు.

## ఘనంగా రక్షాబంధన్ రాఖీ పౌర్ణ వేడుకలు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి వేడుకలను ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కా చెల్లెలు అన్నద మ్ములకు రాఖీలు కట్టారు. ఒకరినొకరు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు..రాఖీ పండుగ సందర్భంగా గ్రామాల్లోని ప్రజలు రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా సంతోషంగా గడిపారు. ఉద్యోగరీత్యా పట్టణాల్లో స్థిరపడ్డ వారు సైతం రాఖీ పండుగ కోసం గ్రామాల్లోకి రావడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**సూర్య బోధన్ రూరల్**

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం బండారుపల్లి గ్రామ శివారులో పేకాటాడుతున్నారన్న పక్క సమాచారం మేరకు, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఐదుగురిని పట్టుకోగా మరో ఇద్దరు పారిపోయినట్టు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుండి 4100 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు దర్యాప్తు చేపట్టినట్టు ఆయన తెలిపారు.

## గిరిజన ఉత్పత్తుల ప్రదర్శనలో పాల్గొన్న లింగంపేట్ గిరిజన మహిళ

**సూర్య,లింగంపేట్**



ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని గిరిజన సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ కొమరంభీమ్ ఆదర్శ భవనం బంజారాహిల్స్ లో నిర్వహించిన గిరిజన మహిళ ఉత్పత్తుల ప్రదర్శనలో కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన రాథోడ్ దుర్గాబాయి దీపిక మహిళా సంఘం తరపున ప్రదర్శన నిర్వహించారు.ఇట్టి గిరిజన ప్రదర్శనను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,పాల్గొని వారు తయా రుచేసిన వస్తువులను తిలకించి లింగంపేట్ గిరిజన మహిళలను రాథోడ్ దుర్గాబాయిని అభినందించారు. ఇట్టి ప్రదర్శనలో గిరిజన నాయకు లు బల్లు నాయక్,బాల్యానాయక్, లు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ నియంత్రిక ఏర్పాటు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం జానకంపేట గ్రామంలో నూతన విద్యుత్ నియంత్రికను ఏర్పాటు చేశారు. విద్యుత్ నియంత్రకను ఉన్నతాధికారి డీఈ రమేష్, ఏఈ జస్వంత్ లు ప్రారంభించారు. నియంత్రికా ఏర్పాటు ద్వారా గ్రామంలో కరెంటు కోతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఉన్నారు

## ఘనంగా తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు నిజాంసాగర్ మండలంలోని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో, జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు జుక్కల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ ఇమ్రోజ్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం తో పాటు, రాఖీ పూర్ణిమ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా భారత్ కి బేటియాం కే భాయ్ నారి సురక్ష కా రక్షక్ రాహుల్ భయ్యా అనే భావంతో, తెలంగాణ మహిళలు, విద్యార్థులు, ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి వంటి పథకాల లబ్ధిదారుల చేతితో తయారు చేసిన ప్రత్యేక రాఖీలను సేకరించి, నిజాంసాగర్ మండలంలోని ఆడపిల్లలు పోస్ట్ ఆఫీస్ ద్వారా నేరుగా ఢిల్లీలోని రాహుల్ గాంధీ రాఖీలను పంపడం జరిగింది.ఈ మహోత్సవ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ ఇమ్రోజ్, నిజాంసాగర్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాము రాథోడ్ ప్రత్యేకంగా పాల్గొని, యువతలో ఉత్సాహాన్ని నింపారు. వీరితోపాటు మండల యువ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వేడుకను విజయవంతం చేశారు.యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ, రాఖీ కట్టే కార్యక్రమం, మహిళా సురక్ష, యువత హక్కులు, రాహుల్ గాంధీ పట్ల ప్రేమాభిమానాలు చాటుతూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ యువజన కాంగ్రెస్, మహిళా భద్రత, విద్య, సంక్షేమ పథకాల ప్రాధాన్యతను మరొకసారి స్పష్టంగా ప్రజలకు తెలియజేయడం జరిగింది. నిజాంసాగర్ నుంచి రాహుల్ గాంధీ గారికి రాఖీ బంధం, తెలంగాణ యువత హృదయాల సందేశం. పోస్టు ద్వారా పంపడం జరిగింది.

## ముప్కాల్ మండలానికి ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు

**సూర్య బాల్కొండ/ముప్కాల్:**

ముప్కాల్ మండలంలోని వెంచిర్యాల, నాగంపేట్ గ్రామాలకు ఎంపీ నిధులు రూ.8.5 లక్షలు మంజూరు అయ్యాయని బీజేపీ మండల అధ్యక్షులు గడ్డం సంతోష్ రెడ్డి తెలిపారు. నాగంపేట్ గ్రామంలో ఆదివాసీ నాయకపోడ్ సంఘ భవనం నిర్మాణానికి రూ.4.5 లక్షలు, వెంచిర్యాల్ గ్రామంలో బంగారు వెంకటేశ్వర స్వామి గుడికి రూ.4 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యలకు పరిష్కార వేదిక..!

- ట్రాన్స్కో ఏ డి ఈ ప్రసాద్ రెడ్డి


**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి సబ్ డివిజన్ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు పరిష్కార వేదికను మంగళవారం వి కె వి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేస్తున్నామని ఏ డీ ఈ ప్రసాద్ రెడ్డి, విద్యుత్ ఏఈ వెంకటస్వామి లు శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకే పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్నామని ఏ డి ఈ ప్రసాద్ రెడ్డి, ఏఈ వెంకట స్వామి లు తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పట్టణంలోని ఎన్పీడీసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఈ వేదిక నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.కరెంట్ బిల్లులకు సంబంధించిన సమస్యలు ,లో వోల్టేజ్ సమస్యలు, మీటర్ రీడింగ్, కొత్త కనెక్షన్లకు సంబంధించిన సమస్యలు ను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. సబ్ డివిజన్ పరిధి లోని ఎల్లారెడ్డి, నాగిరెడ్డి మండలాల పరిధి లోని గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు కొరకు సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ అధికారులు ఉంటారని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు

## కోర్పోల్ ఘనంగా ఆదివాసి దినోత్సవం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని కోర్పోల్ గ్రామంలో శనివారం ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలో ఆదివాసి జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట వెంకట్ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులను ప్రభుత్వం గుర్తించి సపరేట్ శాఖ ఏర్పాటు చేసి ఆదివాసులకు సంక్షేమ పథకాలు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు నూక సిద్ధిరాములు,పుట్ట కాశీరాం, పుట్ట రమేష్,బంజేపల్లి సాయిలు,పుట్ట భీమయ్య ,గోవర్ధన్, కిషన్, ఆదివాసి పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**సూర్య మోపాల్**

మోపాల్ మండలం లోని భైరపూర్ పంచాయతీ పరిధిలో మొక్క జొన్న పంటపై గడ్డి మందు చల్లిన అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలనికోరుతూ అదనపు పాలనాధికారి కిరణ్ కుమార్ గిరిజన నాయకులు వినతి పత్రం అందజేశారు. ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం (ఏఐబీఎస్ఎస్)జిల్లా అధ్యక్షుడు రామావత్ మోహన్ నాయక్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ శ్రీ హరి నాయక్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిర్ సింగ్, గంగాధర్, రవి, రాథోడ్, బాలు నాయక్, ఇందల్ నాయక్, జలంధర్ గౌతమ్, కమలాజీనాయక్, తదితరులు ఉన్నారు.